అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 29 మే 2024 పేజీలు : 04

# కౌంటింగ్ రోజున కట్టుదిట్టమైన భద్రతకు సిద్దమైన పోలీసులు

**- అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వినియోగించే ఆయుధాలు, సామాగ్రిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పరీక్షించిన పోలీసులు**





ఎస్పీ ఎదుట అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వినియోగించే ఆయుధాలు, సామాగ్రిని పరీక్షిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి**

సార్వత్రిక ఎన్నికల కౌంటింగు రోజు కట్టుదిట్టమైన భద్రతలో భాగంగా పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు సంసిద్ధతను జిల్లా ఎస్పీ గౌతమిశాలి మంగళవారం తనిఖీ చేశారు. శాంతిభద్రతలు విఘాతం కలిగేలా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు లేదా అల్లర్లు, ఘర్షనలు తలెత్తిన సందర్భాలలో సద్దుమణిచేందుకు, అల్లరి మూకలను చెదరగొట్టేందుకు వాడే గ్యాస్ గన్, యాంటీ రైయిట్ గన్, ప్లాస్టిక్ పెల్లెట్స్, బాల్లిస్టిక్ క్యాట్రిడ్జిలు, తదితరాలను ఈ రోజు స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో ఉంచి ఒక్కో ఆయుధం ఎలా పని చేస్తోందో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఏ.ఆర్.అధికారులు, సిబ్బంది పరీక్షించారు. ఏమేరకు పని చేస్తున్నాయో ఎస్పీ తనికీ చేశారు. అన్ని పక్కాగా పని చేసేలా సిద్ధం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడానికి తాడిపత్రిలో ఇటీవలే పోలీసులు మాబ్ ఆపరేషన్‌పై మాక్ డ్రిల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మాబ్‌ను చెదరగొట్టేందుకు వినియోగించే ఆయుధాలను పరీక్షించి కౌంటింగు బందోబస్తుకు పోలీసులు సిద్దమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ మునిరాజ, ఆర్.ఐలు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నమో నారసింహ..!!

- ❖ వైభవంగా లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం
- ❖ శాస్త్రోత్తంగా జరిగిన బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు
- ❖ వివిధ ప్రాంతాలనుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ❖ నారసింహుని నామస్మరణతో పునీతులైన భక్తజనం



భక్తజనకోటి మధ్య సాగుతున్న లక్ష్మినరసింహస్వామి రథోత్సవం



రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు



ప్రత్యేకాలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న దృశ్యం





రథాన్ని లాగుతున్న భక్తుల దృశ్యం

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త**

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహస్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం బహుళ పంచమి మంగళవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 20వ తేది శుద్ధ ద్వాదశి రోజు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ముస్తాబుచేసి ఆలయ అర్చకులు ఇతర వేద పండితులు మేళతాళాల నడుమ రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించారు. సాయంత్రం 5.10 గంటల సమయంలో రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరదజాన్ని (ధూళోత్సవం) లాగారు. ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యధాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమం అరగంటపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బి.అక్కిరెడ్డి, ఎంపీపీ యం.నరసింహులు, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, సత్యనారాయణస్వామి, వాసుస్వామి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మడుగుతేరు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే:**

ఉదయం జరిగిన మడుగుతేరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ అసెంబ్లీ అభ్యర్ధి వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. సోదరుడు వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి తొలుత ప్రధానాలయంలో లక్ష్మినరసింహస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోగా అర్చకులు ఆయనకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం ఆయన కొండ కిందకు చేరుకొని మడుగుతేరును లాగారు. ఆయన వెంట ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**భక్తులతో కిక్కిరిసిన పెన్నహోబిళ క్షేత్రం:**

లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రదజోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పెన్నహోబిళ క్షేత్రం కిక్కిరిసింది. రథోత్సవ సమయానికి మాడవీధులన్నీ ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయాయి. భక్తులు అనేకమంది తలనీలాలు సమర్పించి కొండపైన లక్ష్మినరసింహస్వామిని కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**అవాంఛనీయ ఘనటలు జరుగకుండా భారీ పోలీస్ బందోబస్తు:**

బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో ఉరవకొండ యుపీఎస్ సీఐ సురేష్‌బాబు, రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ రాఘువేంద్రప్ప ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు, కూడేరు, గుంతకల్లు, బెలుగుప్ప తదితర పోలీస్ స్టేషన్‌లకు చెందిన సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రథోత్సవం ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్:**

రథోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులు తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్రవాహనాలు, చిన్న పెద్ద వాహనాలన్నీ రోడ్డుపై అరగంటపాటు ఎక్కడివక్కడ నిలిపోవాల్సి వచ్చింది. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.





# ఏర్పాట్లు పకడ్బంధీగా చేయండి

**- స్ట్రాంగ్ రూముల నుండి కౌంటింగ్ హాల్‌కు వెళ్లే మార్గంలో బ్యారికేటింగ్ పటిష్టంగా ఉండాలి**

**- స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు**



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**హిందూపురం, మే 28 ప్రభాతవార్త**

ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బంధీగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం హిందూపురం పట్టణ సమీపంలోని బిట్ కళాశాల కౌంటింగ్ కేంద్రాన్ని స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల నుండి ఈవిఎంలు కౌంటింగ్ హాల్‌కు తీసుకెళ్లడానికి మరియు కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్‌కు వెళ్లడానికి మార్గంలో సపరేటుగా బ్యారికేటింగ్ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బిట్ కళాశాలలో స్ట్రాంగ్ రూములను ఆకస్మికంగా తనిఖీ చేసి భద్రతాపరమైన అంశాలపై సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా సంబంధిత లాగ్‌బుక్‌లో కలెక్టర్ సంతకాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన 6 అసెంబ్లీ, ఒక హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ అయిన బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్ అత్యంత జాగ్రత్తగా భద్రపర్చడం జరిగిందన్నారు. బిట్ కళాశాలలో మొదటి అంతస్తులో సివిల్ ఇంజనీర్ బ్లాక్‌లో మడకశిర నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలన్ల కౌంటింగ్ నిర్వహణ చేపట్టడం జరుగుతుందన్నారు. బిట్ కళాశాలలోని మొదటి అంతస్తులో ల్యాబ్ బ్లాక్‌లో కదిరి నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. బిట్ కళాశాలలోని రెండవ అంతస్తులోని ఈఈఈ బ్లాక్‌లో పెనుగొండ నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. బిట్ కళాశాలలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లోని కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ బ్లాక్‌లో హిందూపురం నియోజకవర్గానికి సంబంధించి అసెంబ్లీ, పార్లమెంట్ సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి విడివిడిగా ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఓట్ల లెక్కింపు కేంద్రాలకు వెళ్లేందుకు ఈవిఎంలు తీసుకెళ్లడానికి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వెళ్లడం సపరేటుగా బ్యారికేడింగ్ ఏర్పాట్లను పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి అధికారులు సమన్వయంతో బ్యారికేటింగ్ చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో సిసి కెమెరాలు, కంట్రోల్ రూమ్‌లో టివిలు ఏర్పాటు చేయాలని కమ్యూనికేషన్ ఇంజనీర్‌ను ఆదేశించారు. హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో మూడవ నెంబర్ రూమ్‌లో కౌంటింగ్ ప్రక్రియ ప్రత్యేక బ్యారికేడ్ల భద్రత చర్యల మధ్య కౌంటింగ్ ప్రక్రియ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. తనిఖీ చేసిన ఆయన అక్కడున్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలిచ్చారు. మూడంచల భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. స్ట్రాంగ్ రూము చుట్టు పక్కల 144 సెక్షన్ అమలులో వున్నదని ప్రజలు ఎవరూ సదరు కళాశాల చుట్టుపక్కల సంచరించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి నియోజకవర్గం ఆర్ఒ భాగ్యరేఖ, ధర్మవరం నియోజకవర్గం ఆర్ఒ వెంకటశివసాయిరెడ్డి, కదిరి నియోజకవర్గం ఆర్ఒ వంశీకృష్ణ, మడకశిర నియోజకవర్గం ఎన్నికల అధికారి గౌరిశంకర్, ఆయా నియోజకవర్గాల ఎన్నికల సహాయ అధికారులు డిఎస్‌పిలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల కౌంటింగ్ చేపడుతున్నాం

**- కౌంటింగ్‌కు అభ్యర్థులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి**

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

**అనంతపురం కలెక్టరేట్, మే 28 ప్రభాతవార్త**

సజావుగా, ప్రశాంతంగా ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికలు-2024 కౌంటింగ్‌పై అభ్యర్థులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అభ్యర్థులు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం కౌంటింగ్ నిర్వహించడం కోసం పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్ట్రాంగ్ రూములను పరిశీలించడం కోసం క్యాండిడేట్, ఎలక్షన్ ఏజెంట్ రూమ్‌ని ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడికి ప్రతిరోజు వెళ్లి పరిశీలన చేస్తున్నామని, అభ్యర్థులు, ఏజెంట్ల నుండి ఏవైనా ఫిర్యాదులు వుంటే తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద శాంతి భద్రతలను పాటించేవారిని ఏజెంట్లుగా నియమించాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ కోసం ఎలాంటి ఫిర్యాదులు లేని అధికారులను నియమించడం జరిగిందని, కౌంటింగ్ సూపర్‌వైజర్లను, అసిస్టెంట్లను, మైక్రో అబ్జర్వర్లను నియమించి శిక్షణ అందించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం అధికారులను నియమించి శిక్షణ ఇచ్చామని, వారికి పోస్టల్ బ్యాలెట్ ఎప్పుడు చెల్లుతుంది, ఎప్పుడు ఇన్ వ్యాలిడ్ అవుతుందనేది పూర్తిగా శిక్షణ అందించామన్నారు. కౌంటింగ్ రోజు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్‌ను ఉదయం 7.30 గంటలకు తెరడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన చోట్ల మరిన్ని టేబుల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కౌంటింగ్‌ను శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ టేబుల్స్ మరిన్ని పెంచాలని, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద ఏజెంట్లకు ఐడి కార్డులు ఇవ్వాలని, తదితర అంశాలను అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు.

ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంటరీ నియోజకవర్గం ఏఆర్ఒ రమేష్‌రెడ్డి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి బి.నారాయణప్ప, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఏజెంట్ ఎంఎండి ఇమామ్‌వలీ, వైసిపి ఏజెంట్ రమేష్, జైభీమ్రావు, భారత్ పార్టీ అభ్యర్థి చిన్నరామప్పనాయక్, నమాజ్వాది పార్టీ అభ్యర్థి షేక్‌నిజాం, స్వతంత్ర అభ్యర్థి వడ్ల కేశవయ్య, స్టాండింగ్ కమిటీ మెంబర్లు బిజెపి ప్రతినిధి ఈశ్వరప్రసాద్, ఆఫ్ ప్రతినిధి మసూద్‌వలి, బిఎస్‌పి ప్రతినిధి అంజయ్య, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్‌కుమార్, సిపిఐఎం ప్రతినిధి బాలరంగయ్య, వైసిపి ప్రతినిధి ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్, మే 28 ప్రభాతవార్త



మిఠాయిలు పంచుకుంటున్న టిడిపి నాయకులు

దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను మంగళవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కేక్ కట్ చేసి పంచుకున్నారు. అదేవిధంగా పరిగి మండలం సేవా మందిరంలో ఎన్‌బికె ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి బియ్యం ప్యాకెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, నాగరాజు, డిఇ రమేష్, బాచి, నంబూరు సతీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌బికె ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# కల్లూరు, కొండూరులో కార్డెన్‌సెర్చ్

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త



సూచనలు ఇస్తున్న సిఐ

మండలంలోని కల్లూరు, కొండూరు గ్రామాల్లో హిందూపురం రూరల్ సిఐ ఈరన్న ఆధ్వర్యంలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. లేపాక్షి ఎస్ఐ గోపి నేతృత్వంలో పోలీసు సిబ్బంది ఈ రెండు గ్రామాల్లో పలు ఇళ్లలో సోదాలు చేశారు. అనంతరం పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో వున్న రౌడీషీటర్లు పోలీసుల సూచనలు, సలహాలను ఆచరించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో రికార్డులు లేని 10 వానాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో వుందన్నారు. ఎక్కడ కూడా గుంపులు, గుంపులుగా చేరి ప్రజలకు ఇబ్బంది కలిగించరాదన్నారు. ఎవరూ గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదన్నారు. అదేవిధంగా బాణసంచా పేల్చేందుకు అనుమతి లేదన్నారు. ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా గొడవపడితే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేసి జిల్లా బహిష్కరణ లేదా పిడియాక్ట్ అమలు చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా కేంద్ర సాయుధ బలగాలు మొహరించడం జరిగిందన్నారు. ఎవరు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లేదా సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, పోస్టులు పెట్టడం చేయరాదన్నారు. అలా చేస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వైకాపాదే విజయం

-హిందూపురంలో భారీ మెజార్టీతో గెలుస్తాం

-వైసిపి ఆత్మీయ సమావేశంలో దీపికవేణురెడ్డి

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న దీపికవేణురెడ్డి



ఆత్మీయ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి భారీ విజయం సాధిస్తుందని హిందూపురం వైకాపా నాయకులు దీపికవేణురెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షిలో మంగళవారం మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో షాదిమహల్‌లో వైసిపి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా వుండాలని పేర్కొన్నారు. కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఆత్మస్థైర్యాన్ని నింపుతూ ఇక్కడ ఎమ్మెల్యేగా, ఎంపిగా మనమే అత్యంత మెజార్టీతో గెలుస్తామన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు, ఎంపిలు గెలిచి సిఎంగా జగనన్నే ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్‌ఎంపిపి లీలావతి, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, అశ్వర్థనారాయణ, ఎంపిటిసి అశ్వర్థప్ప, అగ్రిబోర్డుచైర్మన్ ప్రభాకర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పతనాన్ని చూసేందుకు దేశం మొత్తం ఎదరు చూస్తోంది...

- టిడిపి యువ నాయకులు బిఎం.నాదల్

రాయదుర్గం రూరల్, మే 28 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న టిడిపి యువనాయకుడు బిఎం.నాదల్

తమ ఐదేళ్ల అమానీయా అరాచక, దాష్టికా పాలనతో ఐదు కోట్ల ఆంధ్రులకు నరకం చూపించిన వైసీపీ ప్రభుత్వం పతనాన్ని, గోర ఓటమిని చూడటం కోసం దేశం మొత్తం ఎదరుచూస్తోందని స్టీల్‌ప్లాంట్ సాధన కమిటి అధ్యక్షులు, టిడిపి యువ మైనార్టీ నాయకులు బిఎం.నాదల్ అన్నారు. ఈ మేరకు ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ జూన్ 4న వెలువడే ఫలితాల్లో వైసీపీకి 175సీట్లు వస్తాయంటూ వైసీపీ మంత్రులు రోజుకుక్కరు మాట్లాడడం పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐప్యాక్ పేరెడ్ ఆర్టిస్టులు, వైసీపీ నిరంకుశ పాలనపై తమ కోపాన్ని ప్రజలు ఓట్ల రూపంలో తీర్చుకున్నారని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి దగ్గర నుంచి మంత్రులు శాసనసభ్యులు చేస్తున్న గెలుపు జపం మేకపోతు గాంబిర్యానన్న విషయం రాష్ట్రంలో ఏ చిన్న పిల్లవాడిని అడిగినా చెబుతారన్నారు. వైసీపీ ఓటమి తప్పదు అంటూ పూర్తి నైరాస్యంలో మునిగిపోయిన కార్యకర్తల్లో కాస్త మనో ధైర్యాన్ని నింపేందుకే వైసీపీ నేతలు ఇలా దింపుడు కళ్లెం ఆశల్ని రేకెత్తిస్తున్నారంటూ యద్దేవ చేశారు. ప్రజలు టిడిపి, జనసేన, బిజెపి కూటమికి పట్టం కట్టేందుకు ముగ్గు చూపారన్నారు. కూటమి గెలుపులో యువత పాత్ర కీలకంగా మారిందన్నారు. ఎన్నికల సమయంలో అరాచకాలు సృష్టించాలన్న వైసిపి దుర్మార్గ ఆలోచనలకు అడ్డుగో డగా నిలిచింది యువ కార్యకర్తలే వాక్యాన్ని ఇచ్చారన్నారు. మూడు పార్టీల పోరాట పటిమతో రికార్డు స్థాయిలో విజయాన్ని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలందరూ జూన్ 4న విజయోత్సవ సంబరాలకు సిద్దంగా ఉండాలంటూ ఆయన పిలుపునిచ్చారు.

# ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

లేపాక్షి, మే 28 ప్రభాతవార్త



ఈవిఎం స్ట్రాంగ్ రూమును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

లేపాక్షి మండలంలోని చోళసముద్రం గ్రామ సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో భద్రపరిచిన ఈవిఎం, స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి నియోజకవర్గం ఆర్ఓ భాగ్యరేఖ, ధర్మవరం నియోజకవర్గం ఆర్ఓ వెంకటశివసాయిరెడ్డి, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటిచెప్పారు

కళ్యాణదుర్గం టౌన్, మే 28 ప్రభాతవార్త



మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

టిడిపి వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు అంగరంగవైభవంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి నేతలు, అభిమానులు జరుపుకున్నారు.



కార్యక్రమానికి హాజరైన టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం పట్టణంలోని యస్‌టిఆర్ భవనంలో తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను స్మరించుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహానీయకునిగా తీర్చి దిద్దాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా అమిలినేనిసురేంద్రబాబు మాట్లాడుతూ.. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని అమిలినేని సురేంద్రబాబు కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందామని కార్యకర్తలకు సూచించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

డి.హీరేహాళ్, మే 28 ప్రభాతవార్త:



కేక్‌కట్ చేసి ఎన్టీఆర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న తెదేపా శ్రేణులు

తెదేపా శ్రేణులు ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగలి రాజు ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జాతీయ రహదారి పక్కనే ఉన్న తెదేపా పార్టీ కార్యాలయంలో తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి అందరికి పంచి ఎన్టీఆర్ అమర్హై అంటూ, చంద్రబాబునాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అటు సినీ రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ వన్నె తెచ్చి దేశ, విదేశాలందు తెలుగు వారికి కీర్తిని చాటిన మహనీయుడి జయంతి వేడుకలు జరుపుకోవడం తెలుగువారు గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతికాలంలోనే అధికారంలోకి తెచ్చి రాజకీయ దురదరుడిగా ఖ్యాతి సాధించి సామాన్యుల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆయన తెలిపారు. పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలన్న సదుద్దేశంతో ఆనాడే ఎన్టీఆర్ రూ.2లకే కేజీ బియ్యం అందించి సామాన్యుడి కళ్ళల్లో వెలుగు నింపాలనే సంకల్పంతో విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలందు పెద్దపీట వేసిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు ఓబుళాపురం బూత్ కన్వీనర్ సోమన్నగౌడ్, సీనియర్ నాయకులు వైస్ ఆంజినేయులు, శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ మాకాశి వెంకటేశులు, శెట్టి తిప్పేస్వామి, కనిగిరి వన్నూరుస్వామి, నాగయ్య, నల్లయ్య, గంట వెంకటేశులు, గిరెప్పగారి తిమ్మారెడ్డి, బసిరెడ్డి, బీమరెడ్డి, మాజీ ఎంపిటిసిలు రాజు, గుండ్లపల్లి వెంకటేశులు, తెదేపా సీనియర్ నాయకులు విరుపాక్షిగౌడు, తాయప్ప, బిబిఆర్ బించే బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాసవి ఉత్సవ విగ్రహం కోసం కేజీ వెండి బహుకరించిన గొంది యోగేశ్వర్ ప్రసాద్....

కణేకల్లు, మే 28 ప్రభాతవార్త:



కేజీ వెండిని అందిస్తున్న గొంది యోగేశ్వర్ ప్రసాద్

మండల కేంద్రంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరీ వాసవి మాత దేవాలయంనకు అమ్మవారి ఉత్సవ విగ్రహంకు తనవంతుగా కీర్తిశేషులు బూశెట్టి విజయ్‌కుమార్ గుప్తా(గొందిరాజు) బూశెట్టి గొంది శేషాచలం గుప్తా వీరి జ్ఞాపకార్థం వీరి కుమారులు యోగేశ్వరప్రసాద్ కుటుంబ సభ్యులు ఒక కేజీ వెండిని మంగళవారం ఆలయం సభ్యులకు అందించారు. రాబోయే వాసవి జయంతి సందర్భంగా అమ్మవారు నూతన ఉత్సవ విగ్రహాన్ని తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవం విగ్రహానికి ఇతర సభ్యులు కూడా వెండిని విరాళం అందించారని, నా వంతు వాసవిమాత సేవకు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊదిబత్తిల సుబ్రహ్మణ్యం, ఆర్కే బద్రీనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం

**గుమ్మఘట్ట, మే 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో గురువారం మెగా రక్తదాన శిబిరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ఎంజి.వీరన్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో రక్తం కొరత చాలా తీవ్రంగా ఉందని ప్రమాదం జరిగిన వ్యక్తులకు, గర్భిణి స్త్రీలకు, తల సెమియా పిల్లలకు రక్తం అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మండలంలోని పెద్దలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. మీ తోటి మిత్రులకు ఈ రోజు వచ్చి రక్తదానం చేసి ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారు అవుతారన్నారు.



జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎంజి. వీరన్న ఫైల్‌ఫోటో...

# అశ్వవాహనం పై శ్రీనివాసుడు

రాయదుర్గం, మే 28 ప్రభాతవార్త:



అశ్వవాహనం పై ఊరేగుతున్న శ్రీనివాసుడు

పట్టణంలోని కోటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకట రమణ స్వామి దేవాలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు శ్రీదేవి భూదేవి సమేతంగా అశ్వవాహనం పై దుర్గం ప్రధాన రహదారుల్లో ఊరేగాడు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయాన్నే స్వామి వారికి అర్చకులు సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, పుష్పఅలంకరణ, వస్త్ర అలంకరణ, నైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాదాలు, శ్రీవారి పారాతోత్సవం తదితర పూజలు చేపట్టారు. సాయంకాలం 6గంటలకు స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనం పై స్వామివారి మూలవిరాట్‌ను ఉంచి ఆలయం నుండి తేరుబజార్ మీదుగా వినాయకసర్కిల్, పాతబస్టాండ్, లక్ష్మీబజార్, ఆర్అండ్‌బి అతిథిగృహం వరకు స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటి ఎన్నిక

డి.హీరేహాళ్, మే 28 ప్రభాతవార్త:



మధ్యాహ్న బోజన నూతన కమిటి సభ్యులు

సిఐటియు ఆధ్వర్యంలో మండల మధ్యాహ్నం భోజన నూతన కమిటి ఎంపిక జరిగింది. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు లోకేష్ ఆధ్వర్యంలో మధ్యాహ్న బోజన పథకం నూతన కమిటి ఎంపిక చేయడం జరిగింది. సోమలాపురంలో మధ్యాహ్న బోజన పథకం కార్మికులతో జరిగిన సమావేశంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన కమిటి గౌరవ అధ్యక్షులు తెలిపారు. నూతన కమిటిలో గౌరవాధ్యక్షులు ఎన్.లోకేష్, యూనియన్, అధ్యక్షులు సునీతమ్మ, ఉపాధ్యక్షులు యు.వరలక్ష్మి, కార్యదర్శి ముద్దుల లక్ష్మీ, ఎర్రమ్మ, దేవమ్మ, గంగమ్మ, బి.లక్ష్మీలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ నూతన కమిటి ఎంపిక కార్యక్రమంలో బి.చిదానంద, జయరాం, ఎస్.రామన్నగౌడ, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బూదగవి కొండలో చురుగ్గా కొనసాగుతున్న ఉపాధి పనులు

- సింధూ నాగరికత చిహ్నాలవద్ద వ్యర్థాలు, ముళ్లపొదలను శుభ్రం చేస్తున్న గ్రామస్థులు

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త



బూదగవి గ్రామంలోని కొండలోగల సింధూ నాగరికపు చిహ్నాలు కలిగిన ప్రదేశాలను శుభ్రం చేస్తున్న దృశ్యాలు



మండల పరిధిలోని చారిత్రాత్మకమైన బూదగవి గ్రామంలోని కొండలో ఉపాధి హామీ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. కొండపై నవీన శిలాయుగ వ్య ఆధారాలు, సింధూ నాగరికత చిహ్నాలు ఉండగా కొండపైకి ఎక్కడానికిగల మెట్ల మార్గం, తదితర ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల పోదలు పేరుకు పోవడంతో గ్రామస్థులు చేయిచేయి కలిసి ఉపాధి హామీ పథకం కింద వాటిని శుభ్రం చేస్తున్నారు. గ్రామానికి ఉత్తరభాగంలోని కొండపై పురాతన కాలానికి చెందిన అనేక చారిత్రక ఆధారాలు నేటికీ కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గ్రామం ఉన్న ప్రాంతం ఏర్పడకముందు కొండపైన మైదాన ప్రాంతంలో గ్రామం ఉండేదని అక్కడే వందల ఏళ్ళ క్రితం వెలసిన సింధూ నాగరికతకు సంబంధించిన ఆధారాలు నేటికీ కనిపిస్తుంటాయి. అయితే అక్కడికి వెళ్లేందుకు మెట్ల మార్గం ఉండగా ఆ మార్గం మొత్తం ముళ్లపొదలతో నిండిపోగా కొండపైకి ఎక్కేందుకు ఇబ్బందులు ఏర్పడుతూ వచ్చాయి. దీంతో అటు పర్యాటకులుగాని, పురావస్తుశాఖ అధికారులు గాని వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈక్రమంలోనే గ్రామస్థులు ఉపాధి హామీ పథకం కింద మెట్ల మార్గాన్ని శు భ్రం చేసుకోవడంతో మెట్ల మార్గం గుండా రాకపోకలకు అడ్డంకులు తొలగిపోయాయి. కొండపైన గాదిలింగప్పస్వామి ఆలయం, ధ్వజస్తంభం, పీర్ల చావిడి, అలాయి గుండం, ఎద్దు బొమ్మలు, మనిషి జింకను తరుముతున్న చిత్రం, ఖడ్గం చేతబూనిన ఒక భారీ ఆకారం, భారీ సైజు మనిషి చేతి ముద్రలు, ఎర్రని రంగులో లిఖించి ఉన్నాయి. వీటినన్నింటినీ చూడటానికి పర్యాటకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొండపైకి వెళ్లి రావడానికి మార్గం సుగుమమైంది.

# నాగుల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల, ఎంఎస్ రాజు

గుడిబండ, మే 28 ప్రభాతవార్త



నాగుల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల, ఎంఎస్.రాజు

మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో నిర్వహించిన నాగుల ప్రతిష్టాపన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, మడకశిర కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఎంఎస్.రాజు, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దాసరపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు నాగభూషణం నిర్వహించిన నాగుల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోతేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సెల్ అధ్యక్షులు కిష్ణమూర్తి, జిల్లా లింగాయత్, అధ్యక్షులు దుర్గేష్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జులు భీమరాజు, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, క్రిష్ణప్ప, వెంకటేష్, రాజేంద్ర, శ్రీకాంత్, చిత్రశేఖర్, శ్రీనివాస్, నాగరాజు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్



ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మే 28 ప్రభాతవార్త

మండలపరిధిలోని గంగవరం, కాలవ పల్లి గ్రామాల్లో మంగళవారం మహాత్మా గాంధీ ఉపాధిహామీ పనులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. వలసలకు వెళ్లకుండా ఉపాధి పనులను అధిక సంఖ్యలో కూలీలు పాల్గొనాలని ఆ గ్రామ ప్రజలకు తెలియజేస్తూ, పొలాల్లో వర్షాకాలంలో పడే వర్షాలకు, ఫారం పొండ్లను, గుంతలను ఏర్పాటు చేసి నీటిని నిల్వ ఉంచుకోవాలని వారికి తెలియజేశారు. అందులో భాగంగా కూలీల హాజరు పట్టికను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ క్లస్టర్ విజయలక్ష్మి, ఎంపిడిఓ సుబ్బరాజు, విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి



ఎన్టీఆర్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ, మే 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేశారని, అలాగే తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ భీమరాజు, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, క్రిష్టప్ప, రాజేంద్ర, వెంకటేష్, చిత్రశేఖర్, నాచేపల్లి గంగాధర్, శ్రీనివాస్, శ్రీకాంత్, జనార్దన్, ఈరన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాసిరకం విత్తనం వద్దు...

90శాతం సబ్సీడీతో విత్తనాలు పంపిణీ ముద్దు... - సిపిఎం పార్టీ

గుంతకల్లు అర్బన్, మే 28 ప్రభాతవార్త

ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుంతకల్లు సిపిఎం పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్థానిక మార్కెట్‌యార్డులో రైతులకు విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న తీరుపై వారు పరిశీలించారు. ఈక్రమంలో వారు రైతులకు పంపిణీ చేస్తున్న వేరుశనగ విత్తనం పట్ల రైతు భరోసా పేరిట నాశిరకం విత్తనం పంపిణీ చేయడం తగదని వ్యవసాయాధికారులనుకోరారు. ప్రస్తుత వితప్కరపరిస్థితులు రైతులపాలిటశాపంగా ఉన్నతీంసను దృష్టిలో పెట్టుకుని వారి శ్రేయస్సును కోరుతూ వారి పట్ల ఆదుకునే తీరులో 90శాతం సబ్సీడీతో పంపిణీ చేయడం శ్రేయోదాయకమన్న సత్యాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించాలని హితవుగా పేర్కొన్నారు. రైతుల పట్ల రైతాంగం పట్ల విశ్వసనీయత చూపుతూ నాణ్యమైన విత్తనం అందించి వారికి 90శాతం సబ్సీడీతో ఇవ్వాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కసాపురం రమేష్, సాకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# " అరకొర " పుష్పాలంకరణ సేవలో " శ్రీ నెట్టికంటుడు "

- శాస్త్రోక్తంగా శ్రీనెట్టికంటుని సన్నిధిలో శ్రీహనుమజ్జయంతి మహోత్సవాలు ప్రారంభం
- ఆలయంలో మూడు రోజుల పాటు సాగనున్న మహోత్సవాలు
- మొదటిరోజు తులసీదళములచే శ్రీవారికి లక్షార్చన
- రాత్రి నేత్రానందకరంగా శ్రీవారి ఆలయ ప్రాకారోత్సవం
- నామమాత్రంగా పుష్పముల అలంకరణంటూ ఆలయ అధికారుల తీరుపై భక్తాదుల విమర్శలు



అరకొర పుష్పములచే విశేష అలంకరణగా తలంపుతో శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారు మూలవరులు.



శ్రీవారికి తులసీదళములచే లక్షార్చన సేవలో భక్తాదులతో పాటు ఆలయ అర్చక బృందం.

గుంతకల్లు అర్బన్, మే 28 ప్రభాతవార్త

రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న క్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం ఒకటి. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యాలయం ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు స్థానిక దేవస్థానం అధికారులు సారథ్యంలో దక్షిణాది శ్రీ హనుమద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నుండి శనివారం వరకు (మూడు రోజుల పాటు) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఆలయ అధికారుల నేతృత్వంలో ఆలయ వేదపండితులు, అర్చక బృందం సంయుక్తంగా ఉత్సవ కార్యక్రమాలకు శ్రీకారంచుట్టారు. ఈక్రమంలో మంగళవారం తెల్లవారుజామున యధాప్రకారం శ్రీస్వామి వారి మూలవరులకు విశేష అభిషేకాలుతో విశేష పుష్పములతో అలంకరణ గావించి ప్రత్యేక పూజలను నిర్వహించడం ఆనవాయితీ. కాని ఈ యేడాది శ్రీహనుమద్ జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీవారి మూలవరులకు " అరకొర " పుష్పముల అలంకరణ గావింపు చర్యలతో నామమాత్రంగా పుష్పాల ంకరణ సేవను కొనసాగించారని, విశేష అలంకరణగా గొప్పలు చెప్పడం సరికాదని పలువురు భక్తాదులు దేవస్థానం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పలు విమర్శలకు తావివ్వడం కొసమెరుపు. ఈక్రమంలోనే జయంతి వేడుకలలో భాగంగా ఆలయంలో మొదటిరోజు ఉదయం 8గంటల నుండి వేదపండితులు, అర్చకబృందం సంయుక్తంగా శ్రీస్వామివారి పూజలను నిర్వహించారు. అలాగే సాయంత్రం 4గంటల నుండి శ్రీస్వామివారి ఉత్సవమూర్తి ఏర్పాటుతో తలసీదళములచే లక్షార్చన పూజలు విశేషంగా చేపట్టారు. తదుపరి పలు పూజల నిర వ్రహణలలో భాగంగా గోపూజతో పాటు అఖండ దీపారాధన,అంకురార్పరణ,యాగశాలలో వాస్తుహోమము పారాయణములు, శ్రీరామ, శ్రీఆంజనేయ మూలమంత్ర జపములు తదితర పూజా విశేష కార్యక్రమాలను శాస్త్రోకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పలువురు ధాతలు, ధర్మకర్తల మండలి సభ్యులతో పాటు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

03ATP28_03ATP28.qxd 28-05-2024 PM 10:32 Page 1



# తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర అన్న ఎన్టీఆర్

- 101వ జయంతి వేడుకల్లో టిడిపి నాయకులు



జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

**ఓబుళదేవరచెరువు, మే 28, ప్రభాతవార్త**

సినీ వినీలాకాశంలోనే కాకుండా, తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయ రంగంలో కూడా తనదైన శైలిలో రాణించి తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ నా యకులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మ ండల కేంద్రం, కొండకమర్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఆత్మ గౌరవ నినాదంతో, సమాజంమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అని త్రికరణ శుద్ధిగా నమ్మి బడుగుబలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ కల్పించడమే లక్ష్యంగా తన పాలనను సాగించారన్నారు. పాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి పేద ప్రజలకు ఆరాధ్యదైవం అయ్యాడన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ అంజినప్ప, టిడిపి నాయకులు రాజారెడ్డి, నిజాం, పీట్ల సుధాకర్, దారా నాగేంద్ర, తుమ్మల మహబూబ్‌బాషు, జౌళి బాబా, మహేశ్వర్‌రెడ్డి, బోర్ వెల్ రమణ, సాంబశివారెడ్డి, మస్తానమ్మ, తోళ్ల నరసింహులు, ఎంపీటిసి శ్రీనివాసులు, వార్డు సభ్యుడు ఆంజనేయులు, పీట్ల మనోహర్, శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సునీల్‌కుమార్, బడిశం సురేష్; మాజీ డీలర్లు గంగాద్రి, చంద్రాయుడు, సాయికుమార్, గంటా శ్రీనివాసులు, సొది నాగరాజు,రమణారెడ్డి, రామానాయుడు, ఉపసర్పంచ్ ఉత్తప్ప పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



జయంతి వేడుకలు జరుపుకుంటున్న మండల టిడిపి నాయకులు కార్యకర్తలు

**నంబులపూలకుంట, మే 28, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి నందు టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు దండే రవి, నరసింహులు మాట్లాడుతూ విశ్వం ఉన్నంతవరకు మరిచిపోలేని వ్యక్తి ఎన్‌టిఆర్ అని కొనియాడారు. దండే గంగశేఖర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ఒక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా ఎదిగిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన తీరు ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలు ఆయనను ఆదర్శంగా తీసుకుంటున్నాయని దండే గంగశేఖర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కెపి అంజినప్పనాయుడు, శేఖర్‌నాయుడు, పాల్‌రెడ్డి,అజ్మతుల్లా, క్రిష్ణమాచారి, హరిప్రసాద్, ఆజాద్, శివనాగిరెడ్డి,మౌలాసాబ్, ఉమేష్‌యాదవ్, చంద్రప్ప నాయుడు, ఆదినారాయణ ఆచారి, రెడ్డెప్పరెడ్డి, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**శింగనమల, మే 28 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

నందమూరి తారక రామా రావు 101 జయంతి వేడు కలు మండల కేంద్రంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ పిలుపు మేరకు శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశం కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, సత్యనారాయణ, కె.పెద్దన్న, ముంతా వెంకటేష్, వీరాంజినేయులు, నరేష్, రాజశేఖర్ యాదవ్, చెంద్రాయుడు, పాపన్న, చిన్న ఆంజినేయులు, రాముడు, జడేజా, బెస్త కృష్ణమూర్తి, చంద్ర, సురేష్, నాగరాజు, శంకర, మసూద్ వలి, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో.. మండల పరిధిలోని పెరవలి గ్రామంలో టిడిపి నాయకుడు గోరంట్ల మారుతినాయుడు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరాముడు, గ్రామ సర్పంచు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ట్యూబెక్టమీ ఆపరేషన్లు

- సిహెచ్‌సి పర్యవేక్షకురాలు డాక్టర్ చంద్రకళ



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్‌చంద్రకళ

**శింగనమల, మే 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో ట్యూబెక్టమీ ఆపరేషన్లు జరుగుతున్నాయని, కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకురాలు, గైనకాలజిస్టు డా.చంద్రకళ తెలిపారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ట్యూబెక్టమీ ఆపరేషన్ కొరకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించి, గురువారం ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి శుక్రవారం గర్భవతులకు పరీక్షలు నిర్వహిచండం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల గల గ్రామాల్లోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, మే 28 ప్రభాతవార్త**

42వ డివిజన్‌లో నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీరితోపాటు బూత్ కన్వీనర్ రామాంజినేయులు, చంద్రమౌళినాయుడు, మహ్మద్ బాషా, శ్రీనివాసులు, సురేష్, సరిత, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన విజయశ్రీరెడ్డి, ఈ సందర్భంగా విజయశ్రీరెడ్డి మాట్లాడుతూ.. తెలుగు జాతి ఉన్నంతవకు ఎన్టీఆర్ పేరు చిర స్థాయిగా ఉంటుంది అని రామారావు భౌతికంగా దూరం అయినా తెలుగువారి గుండెలలో నిలిచిపోయారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికీ అమలు అవుతున్నయన్నారు. మహిళలకు ఆస్తిలో సమానవాటా, ఆయన పుణ్య మేనని, సామాన్యులకు రాజకీయ పదవులు కట్టబెట్టినది రామారావు అన్నారు.

# ఏబిసిడబ్ల్యూఓలతో డిడి సమావేశం



14వ రోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా బిసి వెల్ఫేర్ డిడి కుష్బుకొఠారి మంగళవారం తన కార్యాలయంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ.. జూన్ 12వ తేదిన హాస్టల్స్ రీఓపెన్ అవుతున్నయని, అందువల్ల హాస్టళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని అడ్మిషన్లు 100 శాతం చేయాలని ఆదేశించారు. స్కాలర్‌షిప్ అంశాలపైన కూడా చర్చించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏబిసి డబ్ల్యూఓ సుభాషిని, తాడిపత్రి ఏబిసి డబ్ల్యూఓ రంగమ్మ, కళ్యాణదుర్గం ఏబిసి డబ్ల్యూఓ గంగాద్రి, కార్యాలయం పర్యవేక్షకులు నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఇన్‌చార్జ్ ఏపిసిగా డిఈఓ

- 31న పదవీ విరమణ చేయనున్న ప్రస్తుత ఏపిసి

**అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జె.వరప్రసాద్‌రావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. అందులో భాగంగా ఏపిసి ఇన్‌చార్జ్ బాధ్యతలను డిఇఓ బి.వరలక్ష్మికి అప్పగిస్తూ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిఇఓ మే 31వ తేది సాయంత్రం లేదా జూన్ 1న ఇన్‌చార్జ్ ఏపిసిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఏపి మోడల్ స్కూల్స్ సర్వీస్ రూల్స్‌పై సమావేశం

**అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త**

నగరంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఏపి మోడల్ సర్వీస్ రూల్స్ పై మోడల్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు వెంకటేషులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిజగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డ్రాప్ రూల్స్ పై చర్చించారు. సర్వీస్ రూల్స్ డ్రాఫ్ట్‌లో సొసైటీ అనే పదాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీ అనే పదాలను తొలగించాలి, ప్రభుత్వ ఉ పాధ్యాయుల సర్వీస్ రూల్స్ మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు వర్తింపచేయాలి, పిజిటి, ప్రిన్సిపాల్‌కు గెజిటెడ్ హోదా ఇవ్వాలని వంటి పలు ప్రతిపాదనలను చేశారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా రిటైల్ ఎక్స్‌పో

**అనంతపురం కల్చరల్, మే 28 ప్రభాతవార్త**

ఈ నెల 30వ తేదీ అనంతపురం పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్, రామ్‌నగర్‌లో ఉదయం 10 గంటలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై (మెగారిటైల్ ఎక్స్ పో) అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామ్‌గనర్ బ్రాంచి చీఫ్ మేనేజర్ జి.రాజేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యూనియన్ బ్యాంక్ నియమ న ఇబంధనల మేరకు వ్యక్తిగత రుణాలతోపాటు, వాహనాలకు, గృహ నిర్మాణాలకు, విద్యాభివృద్ధి, గోల్డ్‌లోన్ తదితర రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. తమ బ్యాంక్ ద్వారా మంజూరు చేసే రుణ సదుపాయాలపై మెగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జితేంద్ర కుమార్ మిశ్రా హాజరు అవుతున్నట్లు తెలిపారు. అనంతపురం పట్టణ ప్రాంత ప్రజలు మెగా సదస్సులో పాల్గొని, అర్హత గల వారు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం పొందాలని ఆయన కోరారు.

# ఉపాధి కూలీలకు పనికి తగ్గ వేతనం అందించాలి



ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పెద్దన్న

**పుట్టపర్తి రూరల్ మే 28 ప్రభాతవార్త**

ఉపాధి హామి పథకం కింద కార్మికులకు పనికి తగ్గట్టుగా వేతనం అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న పేర్కొన్నారు.మంగళవారం పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెళ్లి పరిశీలించారు.పనిప్రదేశంలో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అక్కడే ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి ఎదురుగానే ఉపాధి కూలీలు నాయకత్వం దృష్టికి తతతీసుకువచ్చారు.ఈ సందర్భంగా కూలీలకు పనికి తగ్గ వేతనం రావడం లేదని 7 వారాలు అవుతున్నా పేస్లిప్పులు ఇవ్వడం లేదని,మస్టర్ అందుబాటులో ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల్లో పేస్లిప్పు లు ఇస్తామని మెడికల్ కిట్లు ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని కూలీలకు చెప్పడం జరిగింది.బకాలు బిల్లులు విషయమై పై అధికారులతో మాట్లాడి తక్షణం చెల్లింపులకు చర్యలు తీసుకుంటాయని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న,ఉపాధి కూలీలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**పుట్లూరు, మే 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌములు, స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వాసుపత్రిలోని రోగులను పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్‌కె చెన్నారెడ్డి, బాలరంగయ్య, సుదర్శన్‌నాయుడు, ఓబులనాయుడు, సర్పంచు శివరామయ్య, శివశంకర్‌రెడ్డి, రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలకు కంప్యూటర్లు వితరణ



కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న రాజేష్‌కుమార్‌రంజన్

**తాడిపత్రిరూరల్, మే 28 ప్రభాతవార్త**

పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు స్థానిక అర్జాస్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం మంగళవారం కంప్యూటర్లను వితరణ చేశారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రయోగశాలలో తగిన కంప్యూటర్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలేంద్రకుమార్, అధ్యాపకులు స్టీల్ ప్లాంట్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన అర్జాస్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కార్పోరేట్ రెస్పాన్సిబిలిటీ పథకం ద్వారా 35 కంప్యూటర్లను అందచేసింది. ఇందులో భాగంగా కంప్యూటర్ ల్యాబ్‌ను అర్జాస్ స్టీల్ ప్లాంట్ హెచ్‌ఆర్ హెడ్-ప్లాంట్ రాజేష్‌కుమార్‌రంజన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెడ్-ఎక్స్టర్నల్ రిలేషన్స్ ఆఫీసర్ మిస్స నరేందర్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మినారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలేంద్రకుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆర్. సునీల్‌కుమార్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాబ్ అచీవర్స్ డే



ఎంపికైన వారికి జాబ్ అలాట్‌మెంట్ ఆర్డర్ అందచేస్తున్న దృశ్యం

**తాడిపత్రిరూరల్, మే 28 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జాబ్ అచీవర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో అల్ట్రాటెక్‌కు ఒకరు, కల్పతరు ప్రాజెక్ట్‌కు ఇద్దరు, రాయల్ ఎంఫిల్డ్‌కు 54 మంది, ఆకృతీ కన్‌స్ట్రక్షన్స్‌కు ఒకరు సెలెక్ట్ అయినట్లు ప్లేస్‌మెంట్ అధికారి సునీల్‌కుమార్ తెలియచేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ జి.శైలేంద్రకుమార్ అభినందనలు తెలిపారు. 10వ తరగతి విద్య అనంతరం పాలిటెక్నిక్ విద్య ద్వారా చిన్న వయసులోనే ఉపాధి అవకాశాలు పొందడం సులభతరమవుతుందని, ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తూ ఆరు నెలల పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాల్లో నెలకు 18 వేల నుండి 20 వేల రూపాయల వరకు ఉపకారవేతనం అందించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కోసం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ నాగరాణి ప్రోత్సాహం అందిస్తున్నారని ఆయన తెలియచేశారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారికి అర్జాస్ స్టీల్ ప్లాంట్ హెచ్‌ఆర్ హెడ్ - ప్లాంట్ రాజేష్‌కుమార్‌రంజన్, హెడ్-ఎక్స్టర్నల్ రిలేషన్స్ ఆఫీసర్ మిస్స నరేందర్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మినారాయణ ఆఫర్ లెటర్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గొడవలకు పాల్పడితే చర్యలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ

**పుట్లూరు, మే 28 ప్రభాతవార్త**

గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ హేమాద్రి హెచ్చరించారు. మంగళవారం ఆయన మండలంలోని కడవకల్లు గ్రామంలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దృష్ట్యా ఎవరూ ఎలాంటి గొడవలకు పాల్పడరాదన్నారు. ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కోలాహలంగా నల్లగంగమ్మ స్వామి బోనాలు

**నంబులపూలకుంట, మే 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని నల్లగంగమ్మ స్వామి బోనాలు సందర్భంగా చాందినీ బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలాట, చెక్కభజన, జక్కికులతో పిల్లలు, పెద్దలు సంతోషంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంతోషంగా ఈ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చాందినీ బండి ఖర్చుల నిమిత్తం బిజేపి మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్‌జాన్ రూ. 12వేలు అందజేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు చాంద్‌భాషా పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**నల్లచెరువు, మే 28, ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా ఆర్‌బికే కేంద్రాల నందు వేరుశనగ విత్తన కాయలను మధ్యాహ్నం నుండి పంపిణీ చేయడంజరుతుందని ఏఓ భారతి పత్రిక ప్రకటన మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా రైతులందరూ వారికి కేటాయించిన తేదీలలో ఆయా గ్రామ పంచాయతీ రైతులు వేరుశనగ విత్తన కాయలను తీసుకెళ్ళాలని ఏఓ తెలిపారు.

# సంక్షేమ ఫలాలను పేదలకు అందించిన మహోన్నతుడు ఎన్టీఆర్

- కందికుంట కందికుంట వెంకట ప్రసాద్



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మే 28 ప్రభాతవార్త**

సంక్షేమ ఫలాలను పేదలకు అందించిన మహోన్నతుడు దివంగత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కదిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సానిక కందికుంట నివాసంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కందికుంట వెంకట ప్రసాద్, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్దఇ అన్నారు. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఏన్టీఆర్‌ను స్పూర్తిగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, జిల్లా ఉపాధ్యక్షులు మోపూరి శెట్టి చంద్రశేఖర్, తలుపుల మండల కన్వీనర్ ముభారక్, ఎస్సీ సెల్ నాయకులు రాజశేఖర్‌బాబు, టిడిపి నాయకులు సులేమాన్, రాజారెడ్డి, కొయ్య రాజేంద్రనాయుడు, మహిళా సంఘం నాయకురాలు ప్రేమలత, గంగరత్నమ్మలు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఆదాయాన్ని పెంచుకుందాం

- టి మధుసూధన్ జిల్లా రవాణా అధికారి



సమావేశంలో మాట్లాడుతున్న డి పి టి ఓ మధుసూదన్

**పుట్టపర్తి టౌన్ మే 28 ప్రభాతవార్త**

ఆర్టీసీలో ప్రతి ఒక్కరూ సమీష్టిగా కృషిచేసి ఆదాయాన్ని పెంచి రాష్ట్రంలోనే సత్యసాయి జిల్లాను మొదటి స్థానంలో నిలుపుకుందామని ఆర్టీసి జిల్లా రవాణా అధికారి టి మధుసూదన్ పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన జిల్లాలోని డిపో మేనేజర్లు,ట్రాఫిక్, గ్యారేజ్,అకౌంట్స్, డిపార్ట్మెంట్, సూపర్వైజర్లతో తన కార్యలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు బయలుదేరక ముందే పనితీరు బాగాలేని సర్వీసులను రీ షెడ్యూల్డ చేయాలని సూచించారు.ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లకు,కండక్టర్లకు గ్యారేజ్,సిబ్బందికి ఆయా డిపోలలో అవగాహన కల్పించాలన్నారు.దూర ప్రాంతాలకు వెళ్లే బుస్సులను ప్రయాణికుల సౌకర్యార్థం శుభ్రంగా ఉంచాలన్నారు.బస్సులలో కేఎంపిలను పెంచాలన్నారు.సమావేవంలో అరుణాచలం కు అధికంగా బస్సులు నడిపిన డిపో మేనేజరు హవపన్న గ్యారేజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రామ్ నిశాంతులను అభినందించి వారికి ప్రశాంత పత్రాలను డిపిటిఓ అందజేశారు.

# జంతు సంరక్షణ నోడల్ అధికారిగా అదనపు ఎస్పి

**పుట్టపర్తి రూరల్ మే 28 ప్రభాతవార్త**



జిల్లా అదనపు ఎస్పి విష్ణు (ఫైల్ ఫోటో)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల మేరకు పశువుల,జంతువుల,సంరక్షణ చట్టాల అమలుకు శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పి ఎన్ విష్ణు ని నోడల్ ఆఫిసర్‌గా నియమించింది.ఈ మేరకు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరిష్‌కుమార్ గుప్తా చీఫ్ ఆఫిసర్ జారి చేసిన ఆదేశాల ప్రకారం నియామకం జరిగింది, పశువులు, జంతువులు, సంరక్షణ చట్టాల అమలు సక్రమంగా జరగడానికి గాను శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్పి ఎన్ విష్ణుని జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ జంతువులు అక్రమ రవాణా మరయు అక్రమ వధ విషయంలో ప్రజలకు ఏవిధమైన సమాచారముగాని,ఏదైనా ఇబ్బంది గాని జరిగినట్లయితే జిల్లా స్థాయి నోడల్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.శ్రీసత్యసాయి జిల్లాలో ఇప్పటికే గో వధ నిషేధంలో ఉందని దీనికి ప్రజల సహకారించాలని కోరారు.అంతేకాక జంతువు సంరక్షణ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన సూచించారు.

# ఒంటరి మహిళకు చేయూత



శ్యామలమ్మకు కుట్టుమిషన్ అందిస్తున్న ఖిద్మత్-ఏ-కల్కి సభ్యులు

**పుట్టపర్తి రూరల్ మే 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో ఒంటరి మహిళ శ్యామలమ్మకు పుట్టపర్తి యువకులు చేయుత నందించారు.పుట్టపర్తికి చెందిన ఖిద్మత్-ఏ-కల్కి సభ్యుల దృష్టికి తీసుకురాగా వారు తమ మిత్రుడైన ఆర్కేనాయుడు సహకారంతో కుట్టు మిషన్ వితరణగా ఆయెకు అందించారు.అడిగిన వెంటనే మానవతావాది ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేయడంతో సంస్థ సభ్యులు ఆర్కే నాయుడును అభినందించారు. మంగళవారం జగరాజుపల్లి గ్రామానికి వెళ్లి ఒంటరి మహిళ శ్యామలమ్మకు కుట్టుమిషన్ అందించారు.ఈ కార్యక్రమంలో షాకీర్,సురేష్,సోహేల్, జావిద్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ సంస్థ సభ్యులు నిర్వహిస్తున్న తరుణంలో వారిని ఎంతో మంది అభినందిస్తున్నారు.

# తప్పిపోయిన నదీషాను తల్లి తండ్రుల చెంతకు..

## - కృషిచేసిన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అండ్ ఆర్‌పిఎఫ్

అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త

తప్పిపోయిన నదీషా (8)ను తల్లిదండ్రుల చెంతకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 అండ్ ఆర్‌పిఎఫ్ నిన్న రాత్రి 9:30 గంటలకు సమయంలో మంత్రాలయం నుంచి బెంగుళూర్‌కు వెళ్లే ట్రైన్ నెంబర్ 11013లో బెంగుళూరుకు చెందిన బి.నాగరాజు వారి క ఉటుంబ సభ్యులు మంత్రాలయం యాత్ర ముగించుకొని ట్రైన్ ఎక్కేందుకు మంత్రాలయం స్టేషన్‌కు వచ్చారు. అప్పటికే ట్రైన్ ఉండడం, ఎక్కువ రద్దీ ఉండడం వలన వారు, వారి భార్యఒక బోగీలో, వారి కుమార్తె (ప్రియ.ఆర్) వేరొకబోగి ట్రైన్ ఎక్కారు. తాత అవ్వలు తన మనవరాలు అయిన నదీషా తన కూతురైన ప్రియతోపాటు ఉ న్నదని, కూతురు ప్రియ తన కూతురు అవ్వాతాతలతో ఉన్నదని భావించారు. ఈ క్రమంలో వారు ఇరువురు బాలికను పట్టించుకోకుండా ట్రైన్‌లో బెంగుళూరుకు వెళ్లారు. అయితే బాలిక మాత్రం ట్రైన్‌లో వేరొక బోగీలో ఎక్కింది. అనంతరం బాలికను ఒంటరిగా ఉండటం గమనించిన టికెట్ కలెక్టర్ ఈ సమాచారాన్ని గుంతకల్లు రైల్వే పోలీస్‌లకు తె లిపారు. గుంతకల్ రైల్వే పోలీసు వారు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అనంతపురం, వారు బాలికను రక్షించి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, బా లల సంక్షేమ సమితి వారి అనుమతితో రాత్రికి బాల సదనంలో తాత్కాలిక వసతి కల్పించారు. మంగళవారం ఉదయ ం తల్లి, అవ్వ తాతలు ట్రైన్ దిగేటప్పుడు పాప లేదనే విషయం తెలు సుకొని బోరున విలపించా రు. వెంటనే వారు గుంతకల్ రైల్వే పోలీసుల ద్వారా చైల్డ్ లైన్ 1098 అనంతపురంలో సురక్షితంగా ఉందని తెలుసుకుని వారు ఈ ఉదయం అనంతపురం చేరుకొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డా.బిఎస్. శ్రీదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినే టర్ కృష్ణమాచారి, డిసిపిఓ మంజునాథ్, నోడల్ ఆఫీసర్ వన జాక్షి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మధ్యాహ్నం బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, సభ్యురాలు కామేశ్వరి వారి ముందు వీరిని హాజరు పర్చగా, వారు వీరి వ్యక్తిగత గుర్తింపు కార్డులను పరిశీలించి బాలిక వారి బిడ్డే అని నిర్ధారించి బాలికను తల్లికి అవ్వ తాతలకు అప్పగించారు. ఇక లేదు అనుకున్న బిడ్డ తమ చెంతకు చేరడంతో తల్లి, అవ్వాతాతలు ఎంతో సంతోషపడి చైల్డ్ హెల్ప్ లైన్ 1098, రైల్వే పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. చైల్డ్‌హె ల్ప్‌లైన్ సిబ్బంది కాల్ సెంటర్ సూపర్‌వైజర్ నవీన్‌కుమార్, కేస్ వర్కర్ నిర్మల, బాలసదనం సూపరింటెండెంట్ నేతాజీ, అటెండర్ శైలామని పాల్గొన్నారు.



చిన్నారిని తల్లి దండ్రులకు అప్పగిస్తున్న దృశ్యం

# ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్

అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త

ఇంటర్మీడియెట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళశారం అనంతపురం నగరంలోని ఆలమూరు రోడ్‌లో ఉన్న ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. మంగళవారం నిర్వహించిన పరీక్షకు 12 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ వెంకట రమణనాయక్, కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, మేనేజ్‌మెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎస్ఎస్ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల తనిఖీ :** అంతకు ముందు నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్‌లో ఎస్ఎస్ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఎస్ఈ అడ్వాన్ ్స సప్లిమెం టరీ పరీక్షలు మే 24వ తేది నుంచి జూన్ 3వ తేది వరకు నిర్వహిస్తుండగా, జిల్లాలో 45 కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు డిఈఓ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



టెన్త్ పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# ప్రపంచ స్కిజో ఫ్రీనియా దినోత్సవం

బుక్కరాయసముద్రం మే 28 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ స్కిజో ఫ్రీనియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగ డాక్టర్ కె.విశ్వనాథరెడ్డి మాట్లడుతూ స్కిజో ఫ్రీనియా అంటే ఇది ఒక దీర్ఘకాలిక మానసిక సమస్య వాడుక భాషలో పిచ్చి లేదా మతి భ్రమణం అని వ్యవహరిస్తూ ఉంటారు. ఇది మనిషి యొక్క ఆలోచనా విధానంలో సమస్యవలన సంభవించే మానసిక రుగ్మత, దీనకి అనేక కారణాలు గలవు వీటిలో ముఖ్యమైనవి వంశపారంపర్యంగా, గర్భస్థ సమయ ంలో తల్లికి వైరల్ జ్వరాలు సోకడం, మత్తు పదార్థాలకు బానిస కావడం చిన్నవయసులో ప్రతి కూల పరిస్థితులను ఎదుర్కోవడం, చిన్న వయ సులో లైంగిక భౌతిక దాడులకు గురికావటం చిన్నవయసులోను ముసలి తనంలో వచ్చు మతి మరుపు లక్షణాలు, ఉబాకాయం రావటం, కుటుంబ సభ్యులతో సఖ్యతతో లేకపోవడం వాటి గురించి తెలియజేశారు. ఇలాంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇందిం ్రప్రియ దర్శిని, సిహెచ్చ్ఓ మోహ న్‌బాబు, శ్రీదేవి సూపర్వైజ ర్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.



మాట్లడుతున్న వైద్యాదికారులు

# ఇద్దరు హోం గార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం

## - జిల్లా ఎస్పీ చేతుల మీదుగా చెక్కులు అందజేత - ఒక్క రోజు వేతనాన్ని అందజేసిన జిల్లా హోంగార్డులను అభినందనలు తెలియజేసిన ఎస్పీ

అనంతపురం, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి

రోడ్డు ప్రమాదం, అనారోగ్యంకారణాలతో వేర్వేరుగా మృతి చెందిన ఇద్దరు హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ గౌతమిశాలి రూ.8,77,200 విలువ చేసే రెండు చెక్కులు అందజేశారు. అనంతపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పని చేస్తున్న హోంగార్డు నిజాముద్దీన్ (హెచ్‌జి నెం.450) రెండున్నరేళ్ల కిందట చనిపోయాడు. శ్రీ సత్యసాయి జిల్లా చెన్నెకొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న హోంగార్డు నాగప్ప (హెచ్‌జి నెం.470) ఈ ఏడాది ఫిబ్రవరి ఆరవ తేదిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. నిజాముద్దీన్ తండ్రి రుఖ్ముద్దీన్‌కు రూ.4,38,600 నాగప్ప భార్య ఉదయ్‌కు రూ.4,38, 600 కలిపి రూ.8,77,200 విలు వ చేసే రెండు చెక్కులను ఎస్పీ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అందజేశారు. జిల్లా హోం గార్డులు తమ గౌరవ వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఇలా సహచర కుటుంబాలకు అంద జేయడం అభినంద నీయమని ఎస్పీ పేర్కొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎస్పి గౌతమి శాలి

# ఘనంగా మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలు

## మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టీనరోజు సందర్బంగా అన్నదానం.

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలు రూరల్ మండలంలలోని సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, పాముురాయి టిడిపి నాయకులు విశ్వనాథ్, రామమోహన్, రఘు, శ్రీనివాసులు,, రామకృష్ణ, బాబు, సాయినాథ్, శ్రీనివాసులు, సుబ్బారావు, సతీష్, కిరణ్, లక్ష్మినారాయణ ఆధ ్వర్య ంలో ఘనంగా నిర్వహించి అనంతరం వారు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసు పత్రి వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలను రూరల్ పంచాయితీలోని నాయకులతో పాటు పాముురాయిలో ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవిం చాలని ఆ దేవుని కోరు కోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న టిడిపి నాయకులు

# సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం

అనంతపురం, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్యశ్శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు ప్రత్యేక దృష్టిని పెట్టి జిల్లా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాతీయ కీలక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం గురించి ప్రత్యేక ప్రణాళిక వేసుకొని ( గామాలలో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల సహాయ సహకారాలతో, ఎంపిడిఓ ఈవోఆర్‌డి గ్రామపంచాయితీ కార్యదర్శిలు సమన్వ యంతో గ్రామాలలో మమేకమై మురికి కాలువలలో పూడిక తీసివేసి చెత్తా చెదారం నిలువ లేకుండా వర్షపు న ఈళ్లు పడిన కాలువలలో నీళ్ల సక్రమంగా పారునట్లు చర్యలు తీసుకోవానలి అలాగే గతంలో మలేరియా ప్రభావిత ప్రాంతాలలో జూన్ ఒకటో తేది నుంచి ప్రత్యేక శ్రద్ధ వహజంచి ఐఆర్‌ఎస్ కిం ద స్ప్రియంగ్ యాక్టివిటీ సక్రమంగా స్పెషలాఫీసర్ పర్యవేక్షణలో జరపా ల్సిందిగా ఆయన మలేరియా సబ్ యూనిట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా సహాయ అధికారి కె.సత్యనారాయణ, ఎంపి హెచ్‌ఓలు గిరిధర్‌రెడ్డి, భక్తుల కోదండరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారులు

# మాజీ మంత్రి పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయల్ విశ్వనాథ్

అనంతపురం రూరల్, మే28ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టినరోజు సందర్బంగా సోమ లదొడ్డి ఎంపి టిసి లక్ష్మి భర్త టిడిపి నాయ కుడు రాయల్ విశ్వనాథ్ స్థానిక నాయకులతో కలసి ఆమెకు పుష్ప గుచ్చాం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకల నుసోమలదొడ్డి పంచాయితీలోని నాయకులతో పాటు పాముురాయిలో ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిం దన్నారు. ఈ ఎన్నికలలో టిడిపి కూటమి అతధిక స్థానాలు సాధించి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. అలాగే రాప్తాడులో మాజీ మంత్రి పరిటాల సునీత ఈ ఎన్నికల ఘన విజయం సాధించడం జరుగుతుందన్నారు. అదే విధంగా పరిటాల సునీత మళ్లీ మంత్రి కావడం ఖచ్చితంగా జరుగుతుందన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలలు తదితరులు పాల్గొన్నారు.



పరిటాల సునీతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలు పుతున్న టిడిపి నాయకుడు రాయల్ విశ్వనాథ్

# తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఎన్టీఆర్

## - పామిడిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతోత్సవ వేడుకలు

పామిడి, మే 28 ప్రభాతవార్త

సినిమా నటుడుగా ఖ్యాతిని ఘడించి రాజకీయ రంగంలో తనదైన శైలిలో ముందుకెళ్ళిన నందమూరి తారక రామారావు తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతుడని టిడిపి నాయకులు కొనియాడారు. టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతోత్స వ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పి ంచారు. సినీరంగంలో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించిన ఎన్టీఆర్ తెలు గుదేశం పార్టీని స్థాపించిన అనతికాలంలో ముఖ్యమంత్రి పదవిని అధిరోహించి ప్రజాభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నారు. అప్పటి కాంగ్రేష్ అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారని తెలిపారు. నిరుపేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ చేసిన సేవలు రాజకీయాలకే వన్నెతెచ్చాయని తెలియజేశారు. మద్యపాన నిషేదం, రెండు రూపాలకు కిలో బియ్యం వంటి పథకాలు నిరుపేదల సంక్షే మానికి దోహద పడ్డాయని ఫలితంగా ఎన్టీఆర్ అత్యంత జనాధరణ కలిగిన నాయ కుడుగా దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేయటం ద్వార చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచాడని వివరించారు. మహానేత ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు టిడిపిని మరింత ముందుకు తీసుకెళ్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారంటూ భవిష్యత్తు టిడిపిదే అని ప్రస్తుతం జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి ఆయన మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతారని ఆకాం క్షించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయ కులు కత్తిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివా సరెడ్డి, ముసలి రెడ్డి, రాజేష్ నాయక్, బొమ్మా మోహన్, కరూరు శివశంకర్, గాదిలింగగౌడ్, ఆనంద్, నల్లబోతుల శ్రీనివాసులు, సుంకప్ప, తిమ్మప్ప, స్టేషన్ సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

అనంతపురం అర్బన్, మే 28 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జయంతి వేడుకలకు ఆయనతోపాటు టిడిపి ముఖ్యనేతలు హాజరై పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి ఎంతో మంది బలహీన వర్గాలను చట్టసభలకు తీసుకెళ్లిన ఘనత ఎన్టీఆర్‌కు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేశులు, జిల్లా అధ్యక్షులు లక్ష్మి న రసింహులు, నాయీబ్రాహ్మణ విభాగం నగర అధ్యక్షులు కడియాల కొండన్న, 41వ డివిజన్ అధ్యక్షులు దళవాయి కుమార్, 45వ డివిజన్ అధ్యక్షులు వి.పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

# నాగదేవతకు ప్రత్యేక పూజలు

పామిడి, మే 28 ప్రభాతవార్త

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు వెలసిన పంచాలింగ సహిత నాగదేవతకు భక్తాదులు ప్రత్యేక పూజలు చేపట్టారు. వైశాఖమాసం మంగళవారంను పురస్కరించుకుని పంచామృత అభిషేకం, సుబ్రమణ్య అష్టోత్తర శతనామావళి పుష్పార్చన, నివేదన, మహామంగళహారతి గావించిచారు. దేవాలయానికి విరివిగా తరలివచ్చిన భక్తులు నాగదేవతను దర్శించుకుని పూజలు చేపట్టి అమ్మవారి కృపకు పాత్రులవ్వగా అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.



శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో వెలసిన నాగదేవత

# స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి

బుక్కరాయసముద్రం, మే 28 ప్రభాతవార్త

తెలుగుజాతి కీర్తి కిరీటం విశ్వవిఖ్యాతి నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు రాజకీయవ్యవస్థలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళ అనినమ్మిన ఏ కైకవ్యక్తి రామారావు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కా ర్యదర్శి కె.రామలింగారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన 101 జయంతి సందర్భంగ శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్బంగ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు .ఇల్లా అధికారి ప్రతినిది పర్వాతనేని శ్రీధర్‌బాబు, మండల కన్వీనరు అశోకుమారు, మాజి సర్పంచు లక్ష్మినారాయణ, పొడరాళ్ళ రవీంద్ర, కేశన్న, చెదుళ్ళ నారాయ ణస్వామి, మల్లికార్జునరెడ్డి, జింకాశివా, ఓబుళపతి, చెరుకూరినారాయణస్వామి, బాబా ఫకృద్దీన్, రంగమ్మ, ఖాదర్ వలి, రఫీ, సన్నా తదితిరులు పాల్గొన్నారు.



ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

# వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించండి

## - జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ

## - పంటల సాగులో అధికగ దిగుబడులు సాధించటమే లక్ష్యంగా రైతులకు అవగాహణ

పామిడి, మే 28 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ పంటల సాగులో రైతులు వ్యవసాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాల యం నందు మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో మంగళవారం రైతులు పంటల సాగ ులో అధికగ దిగుబడులు సాధించటమే లక్ష్యంగా ఖరీఫ్ సాగుకు సమాయత్తం అనే అంశంపై రైతులకు పంటల సాగుపై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్మా పిడి మద్దిలేటి, ఏడిఎ వెంకటరాముడుతో కలిసి పాల్గొన్న జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ వేరుశెనగ, కంది, పత్తి, చీని పంటల సాగు తదనంతరం తలెత్తే సమస్యల గురించి అడిగి తెలుసుకుంటూ రైతులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. ఆయాపంటలకు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను తప్పనిసరిగా వాడాలని సూచిస్తూ సాగులోని పంటలకు ఏయే రకాల మందులను పిచికారి చేయాలి తద్వార అధిక దిగుబడులను ఎలా సాధించవచ్చో తెలియజేశారు. పంటల సాగులో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు వ్యవసాయశాఖ అధికారులు ఉంటారని వెల్లడిం చారు. ఈకార్యక్రమంలో కేవికే డాక్టర్ చందన, ఏఆర్‌ఎస్ డాక్టర్ లోకేష్, డాక్టర్ నటరాజ్, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ భాస్కర్ రావు, డిఆర్‌సి ఏఓ శ్రీనివాస్, ఏఈఓ ప్రసాద్, శ్రీనివాస్, ఆర్బీకే సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహణ కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ.

# టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు 55 శాతం గైర్హాజరు

అనంతపురం న్యూటౌన్, మే 28 ప్రభాతవార్త

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో భాగంగా నాలుగోరోజు మంగళవారం జరిగిన పరీక్షకు 55 శాతం మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు డిఈఓ బి.వరలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 45 సెంటర్లలో ఉదయం 9 :30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరిగిన పరీక్షకు 8173 మంది హాజరు కావాల్సి ఉండగా అందులో 3697(45 శాతం) మంది మాత్రమే హ్యాజరై మిగిలిన 4476 (55 శాతం) మంది గైర్హాజరయ్యా రన్నారు. జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్‌కుమార్ రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్‌లోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. మ ఒదటి రోజు పరీక్షకు 52 శాతం మంది, రెండో రోజు పరీక్షకు 90శాతం మంది, మూడో రోజు పరీక్షకు 77 శాతం మంది, నాలుగో రోజు పరీక్షకు 55 శాతం మంది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీనిని బట్టి చూస్తే ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్షలు రాయడానికి వెళ్లేలా శ్రద్ధ తీసుకోవాలని డిఈఓ సూచించారు.

# విత్తన దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

అనంతపురం, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఎస్. మాసూమ్ బాషా ఆదేశాల మేరకు అధికారులు సిఐ కె.శ్రీనివాసులు, జె.వాసు, ప్రకాష్, వ్యవసాయాధికారి ఎస్ఐ ఫణీంద్రనాథ్‌రెడ్డి, సిబ్బంది, శశికళ, ఎంఏఓలు అనంతపురం పట్టణంలో ఎస్‌విఎస్ అగ్రి సొల్యూషన్స్, గుత్తి రోడ్డు, పాతూరు, బాలాజీ ట్రేడర్స్, ఖాజానగర్ ఆర్టిసి బస్టాండ్ దగ్గర అనంతపురంలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఎస్‌విఎస్ అగ్రి సొల్యూషన్స్‌లో భౌతిక నిల్వలలో స్టాక్ వ్యత్యా సాలను, స్టాక్ బోర్డు అండ్ రిజిస్టర్‌లను సరిగా నిర్వర్తించక పోవడం గుర్తిం చడం జరిగింది. అందుకుగాను సీడ్ యాక్ట్ 1966 అండ్ సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983 చట్ట ప్రకారం విరుద్ధము, అందుకుగాను 1,482 కెజిల విత్తనాలు సుమారు రూ.55,556, విలువగల స్టాక్‌నకు స్థానిక వ్యవసాయాధికారి ద్వారా స్టాప్ సేల్ నోటీలు ఇవ్వడం జరిగింది.



తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు

# సిండికేట్‌ననగర్‌లో ఘనంగా మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టీరోజు వేడుకలు

అనంతపురం రూరల్, మే28 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టీనరోజు సందర్బంగా రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌ననగర్‌లో స్థాని క టిడిపి నాయకులు ,కార్య కర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహి ంచారు ఈ సందర్బంగా వారు మా ట్లాడుతూ రాప్తాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత జన్మదిన వేడుకలను పంచాయితీలోని నాయకులతో కలసి ఘనంగా నిర్వ హిస్తుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో టిడిపి కూటమి అతధిక స్థానాలు సాధించి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. అలాగే రాప్తా డులో మాజీ మంత్రి పరిటాల సునీత ఈ ఎన్నికల ఘన విజయం సాధిం చడం జరుగుతుందన్నారు. అదే విధంగా పరిటాల సునీత మళ్లీ మంత్రి కావడం ఖచ్చితంగా జరుగుతుందన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత నూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు, కార్యకర్తలలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటాం

## - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మే 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లికంటిపల్లి గ్రామంలో అప్పుల బాధ తాళలేక వైఎస్ఆర్‌సిపి కార్యకర్త బి.బాలకృష్ణ(41) అనే వ్యక్తి విష గుళికలు మింగడంతో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి వీరాంజినేయులు, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి బాలకృష్ణ మృతదేహాన్ని పరిశీలించి నివాళులు అర్పించారు. అనంతరం బాలకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తె లియజేశారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, భరోసా కల్పించి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో వారి వెంట ఉల్లికల్లు వైసీపీ నాయకులు పరందామ రెడ్డి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వైసీపీ కార్యకర్త బాలకృష్ణ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

# టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

అనంతపురం అర్బన్, మే 28 ప్రభాతవార్త

ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ 27వ డివిజన్‌కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహజంచారు. వీరితోపాటు నారాయణ స్వామి యాదవ్, అనురాధ, ఆది, జెసిబి నరసింహులు, బెస్త షణ్ముఖ చెర్లో పల్లి రామకృణ, అనం తపురం నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు పూల బాషా, ఎస్.బి .కె.నారా యణస్వామి, రజాక్, సరిపూటి శ్రీకాంత్ హాజీ వలి, నాగభూషణం, రామా నాయుడు, నాగరాజునాయుడు, బోయ రవి 47వ డివిజన్ కుళ్ళాయప్ప, రాయల్ లోకేష్ తాహెర్, కాయగూరల వెంకటేష్, ఆలకుంటవెంకటప్ప, మంగళ రామకృష్ణ, పర ంధామ, నాగరాజు, రెడ్డిపల్లి మధు ఆటో సూరి బాబు, సురేంద్ర, ఫోటో జిలాన్, రఫి, అశోక్ నగర్ గోవిందు వెంకటప్ప, సురేష్, డిష్ రామాంజి, మారుతి, అంజి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన సరిపూటి రమణ**

ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా ఉంటుంది అనిరామారావు భౌతికంగా దూరం అయినా తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికీ అమలు అవుతూన్నయి. మహిళలకు ఆస్తిలో సమాన వాటా ఆయన పుణ్యమే అన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

# చెత్త సేకరణకు నూతన ట్రాక్టర్ మంజూరు

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో చెత్త సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతన ట్రాక్టర్‌ను మంజూరు చేసిందని గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చెత్త సేకరణకు నూతన ట్రాక్టర మంజూరు చేయడం సంతోషంగా ఉందని, దీనికి సహకరించిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి, మండల అధికారులకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ ట్రాక్టర్‌ను సర్పంచ్ ప్రారంభించారు



నూతన ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# సిపిఐ నుంచి ఎర్ర పోతన్న సస్పెన్షన్

## రూరల్ మండల కార్యదర్శి రమేష్.

అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:

భారత కమ్యూని స్ట్ పార్టీ సిపిఐ అనంత రూరల్ మండలం సోమలదోడ్డి శాఖలో పనిచేస్తున్న ఎర్ర పోతన్న అనే వ్యక్తి పార్టీ పేరు చెప్పుకుని పార్టీ కి వ్యతిరేక కాఆర్యకలపాలలు చేస్తూ క్రమ శిక్షణ చర్యలు ఉల్లగించి నందువలన భారత కమ్యూని స్ట్ పార్టీ సిపిఐ అతనిని మందలిస్తూ 6నెలల పాటు సిపిఐ నుంచి ఎర్ర పోతన్న సస్పెండ్ చేయడం జరిగిందని రూరల్ మండల కార్యదర్శి రమేష్ తెలిపారు. ఎర్ర పోతన్న ఎక్కడెనా పార్టీ పేరు చెప్పుకుని అతని స్వంత పనులు చెసుకుంటె ఆ పనులకు పార్టీకి ఎలాంటీ సంబంధం లేదన్నారు.